# TELUGU

*Maximum Marks: 80*
*Time Allowed: Three hours*

*(Candidates are allowed **additional 15 minutes** for **only** reading the paper.
They must **NOT** start writing during this time.)*

*Answer **Questions 1, 2 and 3** in **Section A** and **four** questions from **Section B** on **any three** out of the four prescribed textbooks.*

*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

## SECTION A

## LANGUAGE - 40 MARKS

**Question 1** [15]

**Write a composition in approximately 400 words in Telugu on any *one* of the topics given below:**

**ఈ క్రింది వానిలో ఏదేని ఒక అంశముపై సుమారు 400 మాటలలో వ్యాస రచన చేయుము**

(i) "రైతు దేశానికి వెన్నెముక" - దీనిని సమర్థిస్తూ ఒక వ్యాసము వ్రాయి.

(ii) వన్య ప్రాణుల పరిరక్షణ మన అందరి బాధ్యత - పై అంశాన్ని సమర్థిస్తూ సుదీర్ఘ వ్యాసము వ్రాయుము

(iii) వితరణ లేకుండా ప్లాస్టిక్ ఉపయోగించడం ద్వారా వాతావరణం మీద దాని ప్రభావము గురించి వ్రాయుము

(iv) నీవు చదివిన స్వాతంత్ర్య వీర యోధుని వీరగాధ, నిన్ను ఏ అంశాలు ప్రేరణ కలిగించాయో వ్యాసరూపకముగా వ్రాయుము

(v) 'అంతం కాదిది ఆరంభం' - ఈ అంశం ఆధారముగా చేసుకొని ఒక సంఘటన కానీ వృత్తాంతం కానీ తెలియచేయి:

(vi) క్రింద ఇవ్వబడిన విషయములలో ఏదేని ఒక దానిని ఎన్నుకొని మౌలికాంశాలతో కూడిన వివరములు వ్రాయి

   (a) ప్రకటనలు

   (b) నిరుద్యోగ సమస్య – పరిష్కారం



Downloaded From www.icseboard.org

**Question 2**

**Read the passage given below carefully and answer the questions that follow, using your own words in Telugu:**

**ఈ క్రింది వచనమును జాగ్రత్తగా చదివి దానిని అనుసరించి ఇచ్చిన ప్రశ్నలకు నీ సొంత మాటలతో సమాధానము వ్రాయుము**

భాష అభిప్రాయం వ్యక్తీకరణకు తోడ్పడుతుంది. ప్రపంచములో సుమారు మూడు వేల భాషలున్నాయని అంచనా. వీటిలో లిపి ఉన్న భాషలు, లిపి లేని భాషలు కూడా ఉన్నాయి. లిపి గల భాషలను నాగరిక భాషలుగా గుర్తింపవచ్చును. ఈ నాగరిక భాషలలో పేరెన్నిక గల భాష మన తెలుగు భాష.

మన రాజ్యాంగం చేత గుర్తింపబడిన భాషలు పదునాలుగు, గుర్తింపపడని భాషలు అనేకం. ఉత్తర భారతదేశంలో హిందీ మాట్లాడే వారి సంఖ్య అధికం. దక్షిణ భారతంలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య అధికం. హిందీ జాతీయ భాషగా గుర్తింప బడినది. కానీ ఆ భాషను ఉపయోగించుకోవడంలో రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వబడింది. వివిధ రాష్ట్రాలలో వారి వారి భాషలను అధికార భాషగా గుర్తింప బడి వ్యవహారంలో ఉన్నాయి. దేశభాషలెన్ని ఉన్నా తెలుగుభాషకున్న మాధుర్యం, గొప్పదనం ఇతర భాషలకు లేవని పాశ్చాత్యులు సైతం అంగీకరించారు. తెలుగు భాషను 'ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్' అని ప్రశంసించారు. కర్ణాటక దేశీయుడు, సాహిత్య సమరాంగణ సార్వభౌముడు, ఆంధ్ర కర్ణాటక సామ్రాజ్యాలను ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన ఆంధ్ర భోజుడు, శ్రీ కృష్ణదేవరాయలు కూడా 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని పొగడినాడు. తెలుగు భాషను నేర్చుకొని, ఆముక్తమాల్యద అనే గ్రంధమును రచించాడు. అల్లసాని పెద్దనాది అష్టదిగ్గజకవులనే కాకుండా వందలాది కవులను, పండితులను పోషించాడు. మనుచరిత్రాది అద్భుత గ్రంధాల సృష్టికి కారణభూతుడైనాడు. తెలుగు సాహిత్య పోషణలో రాయల యుగము సువర్ణ యుగముగా ప్రఖ్యాతి చెందినది. మన ఆంధ్రదేశములో ఈస్ట ఇండియా కంపెనీ తరపున ఉద్యోగ నిర్వాహణ చేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ దొర తెలుగు భాషా చక్కదనానికి ముచ్చట పడి, నేర్చుకొని తెలుగు సాహిత్యాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. పై విధంగా గొప్ప భాషగా కీర్తింపడిన తెలుగు భాష కొన్ని సంవత్సరాలపాటు పాలకుల నిర్లక్ష్యానికి గురియైనది. దానికి తోడు తెలుగువారుకూడ ఆంగ్ల భాషా వ్యామోహ పీడితుడై మన భాషను నిర్లక్ష్యము చేయడం సిగ్గుపడవలసిన విషయము. ఈ విషయాన్ని గుర్తించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు తెలుగు భాషకు తిరిగి పట్టం కట్టి అభినవ కృష్ణదేవరాయాలని పేరు తెచ్చుకొన్నారు. తెలుగుభాషకు అధికార భాష స్థాయిని కల్పించి, దాని అభివృద్ధికి ఒక సంఘాన్ని నియమించారు. పరిపాలనా వ్యవహాలన్నీ తెలుగులో నిర్వహించే ఏర్పాట్లు చేశారు. తెలుగు యూనివర్సిటిని స్థాపించి తెలుగు భాష గత వైభవాన్ని పునరుద్ధించారు. తెలుగు భాషా పరిమళాలను ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింపచేశారు. ఇది ఆంధ్రులు గర్వించ దగ్గ విషయము.

Downloaded From www.icseboard.org

తేనెలు చిందించే మధురమైన భాష అజంత భాషా కావడంవల్ల వినడానికి ఇంపుగా ఉంటుంది. అచ్చులతో, హల్లులతో వయ్యారం వలికించే భాష మన తెలుగు భాష. ఇతర భాషా పదజాలన్నీ కూడా తనలో ఇముడ్చుకొని అమృతాన్ని చిందించే భాష మన తెలుగు భాష. అందుకే రామదాసు, క్షేత్రయ్య, త్యాగయ్య, మొదలగు వాగ్గేయ కారులెందరో తమ కీర్తనలను తెలుగులో పాడి శ్రోతలను ఆనందపరచారు. నన్నయ్య, తిక్కన, పోతన, శ్రీనాధుడు. పెద్దన వంటి ప్రాచీన మహాకవులు మొదలుకొని, శ్రీ శ్రీ, నారాయణరెడ్డి, దాశరధి వంటి ఆధునికకవులుఎన్నో అద్భుత గ్రంధాలు రచించారు. తెలుగుభాష ఒంపుసొంపులు ఎంత రమణీయమైనదో  వేమన పద్యాలను పరిశీలిస్తే అర్ధమవుతుంది. అటువంటి విశిష్ట తెలుగు భాష మన భాష కావడం, మన అదృష్టం, తెలుగువారిగా జన్మించడం మన పూర్వ జన్మ సుకృతం

(i) ఆంధ్రప్రదేశ్ గత ముఖ్యమంత్రి, తెలుగు భాషాభివృద్ధికి చేసిన ప్రయత్నములు ఎటువంటివి? [3]

(ii) కృష్ణ దేవరాయలు యుగము స్వర్ణయుగము ఎందుకయినదో వివరింపుము [3]

(iii) తెలుగు భాషలో ప్రాచీన మరియు ఆధునిక కవులు ఎవరు? [3]

(iv)

(a) భాష దేనికి తోడ్పడుతుంది? [1]

(1) భావ వ్యక్తీకరణకు

(2) నాట్యం చేయడానికి

(3) శిల్పం చెక్కడానికి

(4) పరుగెత్తడానికి

(b) మనదేశంలో రాజ్యాంగం చేత గుర్తింపడిన భాషలు: [1]

(1) పదిహేను

(2) పదునాలుగు

(3) పన్నెండు

(4) పదహారు

(c) కృష్ణదేవరాయలు ఏ ప్రాంతానికి చెందినవారు? [1]

(1) తమిళనాడు

(2) కేరళ

(3) కర్ణాటక

(4) తెలంగాణ



Downloaded From www.icseboard.org

(v) [1]

(a) తెలుగు అజంత భాష కాబట్టి వినడానికి సొంపుగా నుండి

(1) పాలు చిందిస్తుంది

(2) తేనె చిందిస్తుంది

(3) అందం చిందిస్తుంది

(4) అసహ్యం చిందిస్తుంది

(b) రాయలవారు తెలుగు భాషను ఏమని ప్రశంసించారు? [1]

(1) ప్రపంచ భాషలలో గొప్పదని

(2) దక్షిణ భాషలలో గొప్పదని

(3) దేశ భాషలలో గొప్పదని

(4) ఆసియా ఖండంలోని భాషలలో గొప్పదని

(c) వాగ్గేయ కారుల పదమునకు అర్థము తెలుపు [1]

(1) నాట్యం చేసేవారు

(2) శిల్పం చెక్కేవారు

(3) చదువు చెప్పేవారు

(4) పాటలు రచించి పాడేవారు

**Question 3**

(A) **Correct the following sentences and rewrite as per the instructions given:**

**క్రింద ఇవ్వబడిన వాక్యాలను నిర్దేశించిన విధంగా వ్రాయండి**

(i) క్రింది గద్యములో తప్పులను సరిచేసి వ్రాయుము [1]

మా వీధిలో తిరుగుతున్న పిల్లికి ఇద్దరు పిల్లలున్నారు

(ii) క్రింది ఖాళీలను సరియైన శబ్దముతో పూరించండి [1]

అణుయుద్ధం నివారణ కోసం ప్రపంచ దేశాలు ______ చేస్తున్నాయి



Downloaded From www.icseboard.org

(iii) క్రింద ఇవ్వబడిన వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించి వ్రాయుము [1]

(a) మా అక్క వివాహము కన్నుల పండుగగా జరిగింది

(b) మా అక్కది వివాహము కన్నుల పండుగగా జరిగింది

(c) మా అక్క వివాహము కన్నుపండుగగా జరిగింది

(d) మా అక్క వివాహము కన్నుల పండుగగా జరిగాయి

(iv) క్రింద ఇవ్వబడిన వాటిలోతప్పుగా ఇవ్వబడిన వాక్యాన్ని గుర్తించి వ్రాయుము [1]

(a) చెప్పులరిగేలా ఎగురు

(b) చంద్రునకు నూలుప్రోగు

(c) అరికాలి మంట నెత్తికెక్కు

(d) ఫక్కున నవ్వు

(v) క్రింద ఇవ్వబడిన వాక్యాలలో గీత గీయబడిన శబ్దానికి బదులుగా సరియైన శబ్దము ఎంచుకో [1]

అరచే సింహం కరవ నేరదు

(a) గాడిద

(b) తాబేలు

(c) కాకి

(d) కుక్క

**(B) Use the idioms in the sentence as per the instructions given:**

నిర్దేశించిన విధంగా క్రింద ఇవ్వబడిన జాతీయాలను వాక్యములలో ప్రయోగించండి

(i) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యము వ్రాయండి [1]

గుండెల్లో రాయిపడు

(ii) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యము వ్రాయండి [1]

అరచేతిలో స్వర్గం



Downloaded From www.icseboard.org

(iii) క్రింద ఇవ్వబడిన వాక్యంలో ఖాళీలను పూర్తి చేయడానికి సరిపోయే జాతీయాన్ని ఎన్నుకోండి [1]

అల్లూరి సీతారామరాజు తన మెరుపు దాడులతో బ్రిటిషు వారిని ______

(a) ఆనందపరచాడు

(b) లెక్కలేకుండా చేసాడు

(c) ఇష్టపడేదట్లు చేసాడు

(d) దద్ధరిల్ల చేసాడు

(iv) క్రింద ఇవ్వబడిన వాక్యానికి సరిపోయే ఒక జాతీయాన్ని ఎన్నుకోండి [1]

సంగీతం పశు శిశువులును కూడా ______

(a) మాయం చేస్తుంది

(b) శ్రమ పరుస్తుంది

(c) బాధ పెడుతుంది

(d) మైమరపిస్తుంది

(v) క్రింద ఇవ్వబడిన జాతీయానికి సరైన అర్థాన్ని గుర్తించండి [1]

రూప కల్పన చేయు అంటే ______

(a) క్రొత్త విషయము కనిపెట్టుట

(b) లెక్కలేకుండా ఉండటం

(c) అసూయ కలగడం

(d) మెచ్చుకోవడం

Downloaded From www.icseboard.org

## SECTION B

## LITERATURE - 40 MARKS

*Answer **four** questions from this section on **any three** out of the four prescribed textbooks.*

**నీవు చదివిన ఏదేని మూడు పుస్తకాలలో, కనీసము ఒక్కొక్క పుస్తకమును నుండి ఒక్కో ప్రశ్నను తప్పని సరిగా గ్రహించి మొత్తము నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము**

### గద్య మందారం (GADYA MANDARAM)

**Question 4**

"రామమూర్తిగారి సంఘ సంస్కరణాసక్తికి ఆయన వ్యక్తిగత జీవితంలో ముఖ్యంగా మూడు సందర్భాలలో మనకు కనిపిస్తుంది. పర్లాకమీడులో ఆయన అధ్యాపకులుగా ఉండగా 'Reading room' అనే పేరుతో ఆ ఊళ్ళో ఒక సాంస్కృతిక సమాజం ఉండేది."

(i) పై వాక్యాలు రచించిన రచయిత ఎవరు? ఆయన పొందిన సన్మానం ఏది? [1]

(ii) గిడుగు వారి ఇంటిలో ఎవరెవరు, ఎందుకు పని మానుకున్నారు? [2]

(iii) గిడుగు తన ఆత్మాభిమానాన్ని, స్వతంత్రతను నిలబెట్టుకున్న సందర్భమేది? [2]

(iv) 1928లో ఆయన చేసిన వితంతు వివాహం, ఆయనకు వచ్చిన ధర్మ సందేహాలు ఏ విధంగా నివృత్తి అయినాయో వివరించు? [5]

**Question 5** [10]

బ్రౌను దొర - గ్రంథ సేకరణలో వేమన పద్యాలను వెలుగులోనికి తెచ్చిన తీరు ఎట్టిది?

**Question 6** [10]

ఆపదల నుండి బయట పడాలంటే యుక్తి, తెలివి ఉండాలి, ఈ అంశాన్ని సోమశర్మ కథ ద్వారా నిరూపించుము.



Downloaded From www.icseboard.org

## SECTION B

## LITERATURE - 40 MARKS

*Answer **four** questions from this section on **any three** out of the four prescribed textbooks.*

**నీవు చదివిన ఏదేని మూడు పుస్తకాలలో, కనీసము ఒక్కొక్క పుస్తమును నుండి ఒక్కో ప్రశ్నను తప్పని సరిగా గ్రహించి మొత్తము నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము**

### గద్య మందారం (GADYA MANDARAM)

**Question 4**

"రామమూర్తిగారి సంఘ సంస్కరణాసక్తికి ఆయన వ్యక్తిగత జీవితంలో ముఖ్యంగా మూడు సందర్భాలలో మనకు కనిపిస్తుంది. పర్లాకమీడులో ఆయన అధ్యాపకులుగా ఉండగా 'Reading room' అనే పేరుతో ఆ ఊళ్ళో ఒక సాంస్కృతిక సమాజం ఉండేది."

(i) పై వాక్యాలు రచించిన రచయిత ఎవరు? ఆయన పొందిన సన్మానం ఏది? [1]

(ii) గిడుగు వారి ఇంటిలో ఎవరెవరు, ఎందుకు పని మానుకున్నారు? [2]

(iii) గిడుగు తన ఆత్మాభిమానాన్ని, స్వతంత్రతను నిలబెట్టుకున్న సందర్భమేది? [2]

(iv) 1928లో ఆయన చేసిన వితంతు వివాహం, ఆయనకు వచ్చిన ధర్మ సందేహాలు ఏ విధంగా నివృత్తి అయినాయో వివరించు? [5]

**Question 5** [10]

బ్రౌను దొర - గ్రంథ సేకరణలో వేమన పద్యాలను వెలుగులోనికి తెచ్చిన తీరు ఎట్టిది?

**Question 6** [10]

ఆపదల నుండి బయట పడాలంటే యుక్తి, తెలివి ఉండాలి. ఈ అంశాన్ని సోమశర్మ కధ ద్వారా నిరూపించుము.



Downloaded From www.icseboard.org

## పద్య మందారం (PADYA MANDARAM)

**Question 7**

"మత్తని చేయి నీది, సుతిమెత్తని వాడవంచు నీ
పోత్తయే సాక్ష్యమిచ్చు, పోలమున్ హలమున గొని దున్నుచో నెటుల్
గిత్తల ముల్లుగోల నదలించితివో| వారి చేల పైన ను
వ్వేత్తుగా వ్రాలుచో పరిగ పిట్టల నెట్టుల తోలినాడవో|"

(i) పై పద్యము ఎవరు రచించారు? ఆయన కలం పేరు తెలుపుము. [1]

(ii) కవి పోతన ఎవరికి, ఏమని వాగ్దానము చేసి ఓదార్చిరి? [2]

(iii) ఏ క్రొత్త ఒరవడికి పోతన ఆద్యుడయ్యాడు? [2]

(iv) పోతన సహజ పాండిత్యానికి నిదర్శములు – వివరించుము. [5]

**Question 8** [10]

నారదుని గాన మాత్సర్యమును వివరించి, దానిని నెట్లు అధిగమించాడో తెలియజేయి?

**Question 9** [10]

డా|| సి. నారాయణ రెడ్డిగారు కృష్ణా నది ప్రవాహపు సుందరతను ఏ విధంగా వర్ణించారు?

## వారసత్వం (VARASATVAM)

**Question 10**

"భానుమతి దురదృష్టవంతురాలు, ఆమె దురదృష్టంలో ఒక ప్రత్యేకత ఉన్నది. చాలామంది దురదృష్టవంతులు చూడగానే పెద్దమ్మ బిడ్డలని తెలుస్తూ ఉంటుంది. భాను ఎప్పుడూ అదృష్టదేవత ముద్దుబిడ్డ వల్లెనే కనిపించేది"

(i) భానుకు ఏ వయస్సులో పెళ్లి అయినది? తండ్రి ఆ పెళ్ళికి ఎంత ఖర్చు చేసాడు? [1]

(ii) భాను ఆస్తి ఎందుకు తరిగి పోయింది? [2]

(iii) భాను పుట్టిల్లు వారు ఏ గతిని పొందారు? [2]

(iv) భాను ఇంటికి చేరిన శాస్త్రి, పరిస్థితి వివరించు? [5]



Downloaded From www.icseboard.org

[10]

**Question 11**

వారసత్వ నవలలో 'భాను' పాత్రను విశ్లేషించుము.

[10]

**Question 12**

సరస్వతి ఒక ఉన్నత శీలము కలిగిన స్త్రీగా ఏ విధంగా చెప్పవచ్చునో వివరింపుము.

## ధర్మ విజయము - (DHARMA VIJAYAM)

**Question 13**

"నాయనా! సుయోధనా! మామ విదురుని మాటలపై తండ్రి గారికెంత యాదరమో నీవెరుంగవా?"

(i) పై మాటకు ఎవరు ఎవరితో అనుచున్నారు? ఇచట తండ్రి ఎవరు? [1]

(ii) సుయోధనుడు తన తండ్రి తరచూ ఏమి ఉపదేశించుచున్నాడని పలికెను? [2]

(iii) శకుని ధర్మరాజెటువంటి వాడని పలికెను? [2]

(iv) మునులు ఏ కారణముతో ఎటువంటి మరియు ఏఏ విషయములలో ధర్మరాజును ప్రోత్సహింతురు? [5]

[10]

**Question 14**

ధర్మ విజయం - నాటకమందు రాక్షసపాత్రయే ప్రధాన పాత్రగా కనిపించును – చర్చించుము.

[10]

**Question 15**

ద్వైత వనములో భానుమతి ద్రౌపదిని అర్థించిన తీరు వివరింపుము.



Downloaded From www.icseboard.org